

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,16 ఏప్రిల్ 2025



## నియోజకవర్గ అభివృద్ధి


# నా లక్ష్యం..





- రూ.2.2కోట్లతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి సౌకర్యాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల...
- మరిన్ని రోడ్లు, డ్రైన్లతో పాటు వడ్డెర కమ్యూనిటీహాల్ నిర్మాణానికి హామీ...





**ఉమ్మడి గోదావరిజిల్లాల సూర్యబ్యూరో:**

వైసిపి ప్రభుత్వంలో నిలచిపోయిన అభివృద్ధి కూటమి ప్రభుత్వంలో పరుగులు తీస్తుందని రాజమహేంద్ర వరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. స్థానిక రాజీవ్ నగర్‌లో,1కోటి8 లక్షలతో నిర్మించిన ప్రధాన సి.సిరోడ్డు,మరో 8కనెక్టింగ్ రోడ్లతోపాటు, డ్రైనేజీ వ్యవస్థను, 42లక్షల రూపాయలతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా రాజీవ్‌నగర్ ప్రాంత వాసులు ఎమ్మెల్యే గోరంట్లకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. రోడ్డు పొడవునా పువ్వుల వర్షం కురిపించారు. ఈసందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రెవిన్యూ కాలనీ రాజీవ్ నగర్, టిట్కో కాలనీలు ఉన్న ఈప్రాంతంలో కలెక్టరేట్‌తో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాల మహిళాప్రాంగణం డైట్ కళాశాల,ఎస్సీ,ఎస్టీ గురుకులపాఠశాల,తెలుగు విశ్వవిద్యాలయం తదితర ప్రముఖ సంస్థలు ఉన్నాయని త్వరలోనే వ్యవసాయ కళాశాల వస్తుందని ఈ ప్రాంతం ప్రముఖమైన సెంటర్‌గా మారబోతుందని అన్నారు. ఈప్రాంత వాసులు సౌకర్యార్థం పాఠశాల రైతు బజార్ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. రూ.1కోటి 8లక్షలతో రోడ్లు డ్రైలతోపాటు 42లక్షల రూపాయలతో

నిర్మించిన వాటర్‌ట్యాంక్ ద్వారా గోదావరి నీటిని అందిస్తున్నామన్నారు. అర్హులైన పేదలకు టిట్కో గృహాలు అందిస్తామని, ఇళ్లను అద్దెకిచ్చిన,వేరే వారికి అమ్ముకున్న, అటువంటి వారికి కేటాయించిన ఇల్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం కూటమి నాయకులు దసరాధరామయ్య, విజ్జన రాజశేఖర్, విజ్జనశివ, నాగేశ్వరరావు, కాలనీ నాయకులు, మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హైవేవద్ద నుంచి ఎర్రకొండను ఆనుకొని సాయిబాబా గుడి వరకు రూ.70 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక మహిళలు గోరంట్లకుహారతులు ఇచ్చారు. స్థానికమహిళల సమస్యలను వింటూ త్వరలోనే మరిన్ని రోడ్లు డ్రైన్లను నిర్మించిన ఉన్నామని అంటూ, వడ్డెర్లకు కమ్యూనిటీ హాల్

- తరువాయి 2లో..

## పేదల పాలిటి పెన్నిధి

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**– ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు**



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** పేదల పాలిట పెన్నిధి, పేదలకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. 58 మందికి గాను రూ.43,23,943లు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంకంపాలెంకు చెందిన చిట్టూరి రామచంద్రరావుకు రూ.97,458లు; ఆత్రేయపురంకు చెందిన పామర్తి వి.వి.సత్యనారాయణకు రూ.76,964లు; పేరిచర్ల వెంకట దుర్గాకు రూ.37,205లు; ఇందుకూరి వెంకట నరసమ్మకు రూ.30,000లు; ముదునూరి పద్మావతికి రూ.30,000లు, పెనుమళ్ల నాగలక్ష్మికి రూ.25,541లు; లొల్లకు చెందిన కల్లూరి సత్యవతికి రూ.45,000లు, అడబాల వరలక్ష్మికి రూ.18,732లు;మెర్లపాలెంకు చెందినకలిదిండి సత్యనారాయణ రాజుకు రూ.40,795లు; దేవరపల్లికి చెందిన పెద్దింటి వర ప్రసాదరావుకు రూ.2,40,900లు; పట్టా దుర్గారావుకు రూ.66,267లు; లక్ష్మీపోలవరంకు చెందిన చోడిశెట్టి హేమంత్ వినయ్‌కి

- తరువాయి 2లో..

## పార్టీ బలోపేతానికి కృషి

**– జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జగ్గిరెడ్డి**



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు చర్ల జగ్గిరెడ్డిఅన్నారు. ఆయన మంగళవారం కోనసీమ తిరుపతిగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పదవికి తగున్యాయం చేస్తామని, ఎక్కడైనా లోటుబాట్లు ఉంటే సరిదిద్ది వచ్చే ఎన్నికల్లో సత్తా చాటుతామని అన్నారు. పార్టీకి పూర్వ వైభవం రావడంతోపాటు జగన్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. వైకాపా అమలు చేసిన పథకాలన్నీ పేర్లు మార్చి తమ పథకాలని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలంతా ఈవిషయం గమనిస్తున్నారన్నారు. ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగాఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండా అన్నపూర్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముదునూరు కృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం..











**మొదటిపేజి తరువాయి**

నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రూరల్ మండలం అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి జి వెంకట్రావు పట్టణ పార్టీ అధ్యక్షుడు పండు అప్పారావు పార్టీ రూరల్ మండలం అధ్యక్షుడు ఎం శివ ప్రసాద్ రాష్ట్ర టూరిజం బోర్డ్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, సీనియర్ నాయకుడు మార్ని వాసుదేవరావు, స్థానిక నాయకులు P. ఏక బాబు,ఆళ్ల ఆనందరావు, తలారి మూర్తి, నీలి కోటేశ్వరరావు, దాసరిసాగర్,పౌరోజు మాణిక్యాలరావు,N.రమేష్బత్తిన ఏడుకొండలు, షేక్ మహమ్మద్ జనసేన నాయకులు ఎడ్ల మహేష్, బీరా ప్రకాష్ షేక్ హసీనా, ఎడ్ల వెంకటేష్, బీజేపీ నాయకులు ఒంటెద్దు స్వామి, పన్నాల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలి

**లింగపాలెం,మేజర్‌న్యూస్:** లింగపాలెం మండలం వేములపల్లి గ్రామంలో జరిగిన టెన్నిస్ క్రికెట్ బాల్ టోర్న మెంట్‌లో ఎస్ ఆర్ కె టీం వర్సెస్ ఆడమిల్లి టీం తలపడగా టాస్ గెలిచి ఎస్‌ఆర్కె టీం బ్యాటింగ్ ఎంచుకొని 12 ఓవర్లకు 134 రన్స్ చేసింది. ఆడమిల్లి టీం 12 ఓవర్లకు 6 వికెట్ల నష్టానికి 97 పరుగులు చేసి ఓడిపోయింది. 67 పరుగుల తేడాతో భారీ విజయం దిశగా ఎస్ ఆర్ కే టీం దూసుకుపోయింది. టాస్ గెలిచిన ఎస్ ఆర్ కే టీమ్‌ను శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అభినందించారు. ఆడమిల్లి టీంకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని అలాగే క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ మ్యాచ్ తిలకించడానికి నియోజకవర్గ 4 మండలాల నుండి కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో హాజరైనారు.

# ప్రజల భవిష్యత్ నీటి అవసరాలను తీర్చేందుకు కృషి

## - ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజల భవిష్యత్ నీటి అవసరాలను తీర్చేందుకు బాధ్యతాయుతంగాపనిచేస్తున్నామని ఎమ్మెల్యేబడేటిచంటి వెల్లడించారు. ఈవేసవిలో నియోజకవర్గంలో ఎక్కడా నీటిఎద్దడి తలెత్తకుండా సమర్థవంతమైన చర్యలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజల కనీస అవసరాలను తీర్చేందుకు ఎమ్మెల్యే బడేటి చంటి నిరంతరాయంగా, సమర్థవంతంగా శ్రమిస్తున్నారు. ఇదేక్రమంలో ఏపి అసెంబ్లీలోనూ ఆయా సమస్యల వాణిని గట్టిగా వినిపించి,వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారు. త్రాగునీటి సమస్యను సైతం అసెంబ్లీలో ప్రస్తావించిన ఆయన ఆ సమస్య పరిష్కారానికి కూడా చర్యలు చేపట్టారు. తాజాగా మంగళ వారం ఏలూరు మల్కాపురంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్దకు చేరు కున్న ఎమ్మెల్యే చంటి అక్కడ కృష్ణ కెనాల్ నుండి మోటార్ల ద్వారా ట్యాం కును నింపే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం 17 మోటార్లతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నింపే ప్రయత్నం జరుగుతోందన్నారు.కాలువను మరోవారం రోజులపాటూ అదనంగా వదలాలని సంబంధిత మంత్రిని కోరానన్న ఎమ్మెల్యే చంటి ఆ దిశగా సఫలికృతమవ్వడం సంతోషాన్నిచ్చిందన్నారు. దీంతో యుద్ధప్రాతిపదికన 17 మోటార్ల సాయంతో కాలువ నుండి నీటిని తోడే ప్రయత్నంలో భాగం గా రాత్రింబవళ్ళు చేసిన కృషిఫలితంగా ట్యాంకులో ప్రస్తుత నీటిమట్టం 11 మీటర్లకు చేరుకుందన్నారు. ఆ స్థాయి 14 మీటర్లకు చేరుకుంటే భవిష్యత్తులో నీటి కష్టాలు తప్పుతాయని, ప్రజలు కూడా నీటిని వృథాచే యకుండా బాధ్యతాయుతంగా మెలగాలని ఎమ్మెల్యే చంటి సూచిం చారు. ఆయన వెంట ఇరిగేషన్ ఎస్‌ఈ నాగార్జునరావు, కార్పొరేషన్ కమిషనర్ ఎ.భానుప్రతాప్,ఎంఈ సురేంద్రబాబు, ఏఈలు సాంబశివ రావు,సుబ్రహ్మ ణ్యం,కో-ఆప్షన్‌సభ్యులుఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ సబన శ్రీనివాస్,టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి పాల్గొన్నారు.

# పేదల పాలిటి పెన్నిధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**మొదటిపేజి తరువాయి**

రూ.2,00,000లు; రావులపాలెంకు చెందిన సొంగా వెంకట శైలజకు రూ.1,00,000లు, మల్లిడి సుబ్బారెడ్డికి రూ.3,13,646లు; అంబటి మణికంఠ సాయికి రూ.80,000లు; పొడగట్లపల్లికి చెందిన పెదపట్టపు సూరిబాబుకు రూ.1,78,605లు ఇవ్వడం జరిగింది. వీరితో పాటు ఇంకా పలువురు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందుకున్నవారిలో ఉన్నారు. మంజూరు చేసినముఖ్యమంతి చంద్రబాబుకు ధన్యవాదాలుతెలియజేశారు. పేదలకు ఆదుకోవడంలో గాని,అండగా ఉండటంలో గానీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుంటారని సత్యానందరావు తెలిపారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని కొత్తపాడులో జయంతి ఉత్సవ సభ ఏర్పాటు చేసినట్లు నవచైతన్య యువజన సంఘం నాయకులు కారెం బాబురావు చెప్పారు. ఈ కార్యక్రమానికి యస్.వి.కె.పి.అండ్ పి.వి.ఆర్ జూనియర్ కాలేజ్ రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ సాదే బాలచందర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఇరగవరం మండల మాజీ జెడ్.పిటీ.సి, జిల్లా యస్. సి సెల్ అధ్యక్షులు చుక్కా సాయి బాబు, ఈదా రామారావు, బుడితి రాము, పొట్ల దుర్గారావు,బొంత సురేష్, బుడితి లాజర్, పొట్ల ప్రదీప్ కరెం రమేష్, ములపార్తి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో పొట్టిపాడు రైల్వే గేట్ దగ్గర్లో సుమారు 25-30 సం.ల వయస్సు కలిగిన యువకుడు వివేక్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని ఎత్తు సుమారుగా 5.5, నల్లని జుట్టు,చామన ఛాయ, సామాన్య దేహ దారుఢ్యం. మృతుడు సిమెంట్ రంగు నిలువు చారలు గల తెలుపు పొడవు చేతుల చొక్కా, నీలం,నలుపు రంగు షార్ట్,సిమెంట్ రంగు టి షర్ట్ కలిగి ఉన్నాడు. మృతుని తాలూకా ఎవరూ లేని కారణంగా మృత దేహాన్ని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో భద్రపరిచారు. రైల్వే ఎస్ఐ పి.సైమన్ 9988219559 కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సి ఎం సహాయ నిధి అందజేసిన ప్రభుత్వ విప్ నాయకర్

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** స్థానికజనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అందజేశారు. మల్లవరం పెదలంకకు చెందిన వీరవల్లి కృష్ణ కుమారి,రు 14,500,పడవల ధన నాగేశ్వరరావు, మొగల్తూరుకి చెందిన పడవల నాగేశ్వరరావుకు రు 92,038, నరసాపురంకు చెందిన గంటా శ్రీనివారావు, రు 35,600, వైఎస్ పాలెంకు చెందిన తెలగంశెట్టి శ్రీరాము లుకు రు 57,109, కోమటితిప్పకు రు 74,924,జవ్వాది చిన మాణిక్యాల రావు, కె.బేతపూడి రు 64,880 చెక్కు లను అందజేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వం ద్వారా అందుతున్న సహాయాన్ని త్వరితంగా అందజేయడమే తన కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి గోపి కృష్ణ, నిప్పులేటి తారకరామారావు, బొమ్మిడి సూర్య కుమారి కృష్ణమూర్తి, అందే దొరబాబు, లక్కు బాబి, కుసుమ కిరణ్ నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# అడ్డకొండ భూమిని నిరుపేదలకు కేటాయించాలి

**- అగ్రవర్ణ భూస్వాములైన ఏలేటి కుటుంబాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**- ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** మల్లిసాల, గండేపల్లి మండలంకే గోపాలపురం గ్రామాల పరిధిలో గల సర్వేనెంబర్ 353లో 508 ఎకరాల ప్రభుత్వ పోరంబోకైన అడ్డకొండ భూమిని గత రెండున్నర దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న దళిత గిరిజన నిరుపేదలకు పట్టాల మంజూరు చేయాలని, అగ్రవర్ణ భూస్వాములైన సామర్లకోటకు చెందిన ఏలేటి కుటుంబాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు జగ్గంపేట ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి ఎమ్మార్వో, ఎస్సై గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్ మాట్లాడుతూ సామర్లకోటకు చెందిన అగ్రవర్ణ భూస్వాములైన ఏలేటి కుటుంబీకులు అక్రమంగా అనుభవిస్తున్న అడ్డకొండ భూమిపై1984 నుండి రెండు గ్రామాల ప్రజలు రాజీలేని పోరాటం కొనసాగిస్తుండగా 2002 లో అప్పటి జాయింట్ కలెక్టర్ ద్వివేది గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు చేసి అడ్డకొండ భూమిపై విచారణ చేసి ఈ భూమి ప్రభుత్వ పోరంబోకు అని ప్రకటించిన కూడ, అగ్రవర్ణ భూస్వాములైన ఏలేటి కుటుంబీకులు తమ ఆర్థిక సామాజిక రాజకీయ పలుకుబడితో,అధికారుల అండదండలతో అక్రమంగా అనుభవిస్తుంటే, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దళిత, గిరిజనులు అడ్డుకొని రెండున్నర దశాబ్దాలుగా తుప్పలు డొంకలు తొలగించి మామిడి తోటను సాగులోకి తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. కాని ఏలేటి భూస్వాములు సామాజికంగా,ఆర్థికంగా రాజకీయ అండదండలతో కోర్టు నుండి స్టే ఆర్డర్లు ఉన్నాయని అనేక కుట్ర కేసులు బనాయిస్తూ అనేకమార్లు దళిత గిరిజనులపై దాడులు కూడా చేసిన పరిస్థితి మనకు తెలిసిందే అని గుర్తు చేశారు. అయినా రెండు గ్రామాల ప్రజలు వెనకడుగు వేయకుండా, రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నయన్నారు. కాగా ఈ సంవత్సరం మామిడి,జీడి మామిడి తోటలను దళారులకు అమ్మేసి పలసయాన్ని గుట్టు చప్పుడు కాకుండా తరలించి సొమ్ము చేసుకునే ప్రయత్నం చేయగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రెండు గ్రామల దళిత గిరిజనులు అడ్డుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఎమ్మార్వో, ఎస్సై దృష్టికి తీసుకెల్లామని తెలిపారు. ఈ విషయంపై పైఅధికారులు తక్షణం స్పందించి నిరుపేదలైన దళిత గిరిజనులకు హక్కు కల్పించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే దళిత గిరిజనులు సాగులోకి తీసుకొచ్చిన పలసాయాన్ని దోసుకెళ్లే ప్రయత్నానికి పూనుకున్న ఏలేటి కుటుంబాలపై ఎస్సీ -ఎస్టీ అట్రాసిటీ కేసు తక్షణం నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.రామలింగేశ్వరరావు, సురేష్ డాన్ శీను జాను పిడిఎస్యు విద్య మన రాష్ట్ర కార్యదర్శి కే సతీష్ రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అధ్వానంగా రోడ్డు నిర్మాణ పనులు

**- పట్టించుకోని ఆర్ & బి అధికారులు....**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రామవరం గ్రామం నుండి మర్రిపాక వెళ్లే రహదారి రోడ్డుపనులు మధ్యలోనే నిలిపివేయడంతో గ్రామస్తులు వాహనదారులు మరియు రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహాల వారు రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా తయారైనది. గత 3 నెలల క్రితం ఆర్ & బి అధికారులు రామవరం హైవే రోడ్డు నుండి మర్రిపాక గ్రామం వెళ్లే సిమెంట్ రోడ్డు పనులు చేపట్టడం జరిగింది. గ్రామం మధ్యలో సుమారు 30 మీటర్ల వరకు రోడ్డు ఒక పక్కన వెయ్యకుండా అసంపూర్తిగా నిలిపివేయడంతో గ్రామస్తులు మరియు రోడ్డు పక్కన ఉన్న గృహాల వాళ్ళకి ఇళ్లల్లోకి వెళ్ళటానికి దారి సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. ప్రతిరోజు వేలాది మంది ప్రయాణించే మార్గంలో రోడ్డు పనులు నిలిచిపోవడంతో ప్రజలు మరియు రోడ్డుకి ఇరువైపున ఉన్నటువంటి గృహాల వారు చిన్న పిల్లల స్కూలుకు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. గౌరవ కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ చొరవ తీసుకొని నిలిచిపోయిన రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా కోర్టు ఆవరణలో అండర్ ట్రయిల్ రివ్యూ కమిటీ మీటింగ్ & ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** మంగళవారం గౌరవ తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత జిల్లా కోర్టు ఆవరణలో అండర్ ట్రయిల్ రివ్యూ కమిటీమీటింగ్‌మరియు ఎగ్జిక్యూటివ్ బాడీమీటింగ్ నిర్వహించారు. ఈసమావేశంలో విచారణలో ఉన్న ఖైదీల కేసుల దర్యాప్తు, చార్జీ షీట్ ఫైల్ చేసే విషయంలో పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. బెయిలు/జామీనుల విషయంలో ఖైదీలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించి, సంబంధిత అధికారులకు తగిన సిపార్సులు చేశారు. ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ నందు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాచరణపై. బాధితుల పరిహారాల కేసులపై చర్చలు జరిగాయి. మే 10న జరగబోవు జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కార యోగ్యమున్న వీలైనన్ని ఎక్కువ కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇరువురి కక్షిదారులతో మాట్లాడి ఏకాబిప్రాయానికి కృషి చేయాలని సంబందిత అదికారులకు తెలియచేసారు. ఈసమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కె.జానీ బాషా ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీ లక్ష్మీ , తూర్పు గోదావరి జిల్లా అడిషనల్ ఎస్. పి ఏ.వి. సుబ్బరాజు , కాకినాడ పోలీస్ అధికారి మనీష్ దేవ్ పటేల్ ,గవర్నమెంట్ ప్లీడర్ సి. హెచ్.వి. ప్రసాద్ , అడిషనల్ పబ్లిక్ ప్రాసెకూటర్ కె.రాధకృష్ణరాజు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పోలీస్ అధికార్లు, రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు మరియు ప్రత్యేక మహిళ జైలు అధికారులు, డిస్ట్రిక్ట్ సబ్ జైల్ ఆఫీసర్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'మన మిత్ర' కాంపెయిన్‌పై అవగాహన - ఎంపిడిఓ





**అల్లవరం,మేజర్‌న్యూస్ :** ప్రజలకు వివిధ శాఖల సేవలు వారి మొబైల్ వాట్సాప్ ద్వారా పొందే లా రూపొందించిన 'మన మిత్ర' పై సచివాలయం సిబ్బంది ప్రజల వద్దకు వెళ్లి వాళ్ళ మొబైల్ ఫోన్లలో 9552300009 నంబర్ సేవ్ చేసి కరెంట్ బిల్లు చెల్లింపు, టిటిడి సేవలు, ఇతర ప్రముఖ దేవాలయాలు దర్శనాలు, ఆర్టీసీ టికెట్ రిజర్వేషన్, రెవిన్యూ సేవలు, పిజిఆర్ఎస్ ఫిర్యాదు స్థితి చెక్ చేయడం వంటివి ఎలా చేసుకోవచ్చో అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్ర మంను ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ బోడసకర్రులో పరిశీలించి ప్రజలకు, సచివాలయం సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మన మిత్ర కాంపెయిన్, సిటిజన్ ఈకేవైసి అప్డేట్ ప్రోగ్రెస్ పెంచాలని, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లు తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏవో లక్ష్మణ్, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ స్వామి, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం విశాఖపట్నం, గాజువాకకు చెందిన నూక వెంకట గణేశ్వరరావు, జ్యోతి గణేష్ కుమార్, నూకనాయుడు, నానాజీ, సత్తిబాబులు రూ.50 ,117లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

# పంచాయతీలకు ఆర్థిక వనరులు

**- డిఎల్‌పిఓ రాజు**



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** వివిధ పథకాలు ద్వారా పంచాయతీలకు ఆర్థిక వనరులు సమకూర్చేందుకు కృషి చేస్తామని డిఎల్‌పిఓ ఎ.రాజు అన్నారు. ఆయన మంగళవారం ర్యాలీ గ్రామాల్లో పర్యటించి చెత్త నుండి సంపద కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్యం సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. తడి పొడి చెత్త వేరువేరుగా చేయించి సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. ఇంటింటికి తిరిగి పారిశుధ్యంపై అవగాహన కల్పించారు.

అనంతరం యుపిఆర్‌డి యు.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. వేసవి సమీపిస్తున్నందున ఎక్కడా తాగునీటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే కార్యాలయం దృష్టికి తీసుకురావాలన్నారు. నూరుశాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రాయోజిత పథకాలపై అవగాహన కల్పించాలి

- వికసిత భారత్-2047, స్వర్ణాంధ్ర
- 2047లక్ష్య సాధనకు కృషి చేయాలి
- అధికారులను కోరిన రాష్ట్ర 20సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రాయోజిత పథకాల లబ్ధిని అర్హులైన వారికి అందేలా అవగాహన కల్పించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించిన వికసిత భారత్-2047, స్వర్ణాంధ్ర- 2047లక్ష్య సాధనకు చర్యలు చేపట్టి వికసిత కాకినాడ సాధనకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర 20 సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్ కోరారు.

20 సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్ కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌తో కలిసి ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల పురోగతి,చేపట్టిన ప్రాజెక్టుల అమలు తీరు,మౌలిక సదుపాయాలు కల్పనపై వివిధశాఖల జిల్లాస్థాయి అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో శాసనమండలి సభ్యులు కర్రిపద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన,డీఆర్వో వెంకటరావు హాజరయ్యారు. ఉపాధి హామీ పథకం ప్రస్తుత అమలు తీరు పైన, ప్రతి గ్రామ పరిధిలోని ప్రతి గృహానికి సురక్షిత త్రాగు నీరు ఇచ్చే సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జల్ జీవన్ మిషన్ అమలు తీరు, కాకినాడ పట్టణంలో స్మార్ట్ సిటీ,అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు,అమృత్ 2.0 లక్ష్యాల పైన, గ్రామీణ సడక్ యోజన, లక్‌పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, పీఎం సూర్యఘర్, కుసుమ్, పీఎం ఆవాస యోజన, పీఎం విశ్వకర్మ యోజన వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు, కాకినాడ జిల్లాను పోర్ట్ ఆధారిత వస్తు తయారీ కేంద్రంగా మలచడానికి, పర్యాటక రంగం అభివృద్ధి, జిల్లాలో పారిశ్రామికీకరణ తదితర అంశాలపై ఆయన జిల్లా కలెక్టర్‌తో కలిసి సమీక్షించారు. ఈసందర్భంగాలంకాదినకర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం వికాసిత భారత్ -2047,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణాంధ్ర-2047లక్ష్యసాధనలో కాకినాడజిల్లా పరిధి లో ఉన్న అవకాశాలు,ఎదురయ్యేసవాళ్లను అధిగమించి విజయవంతంగా వికసిత కాకినాడ జిల్లాగా రూపుదిద్దవచ్చు అనే లక్ష్యంతో అధికారులు పని చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంపై మాట్లాడుతూ పల్లె పండుగ క్రింద సీసీ రోడ్లు లక్ష్యంలో 93% సాధించి 146.42 కి.మీ, పశువుల షెడ్ల నిర్మాణం లక్ష్యానికి మించి 149 శాతంతో 1045 షెడ్లను పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. గ్రామీణ సడక్ యోజనపై మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ సడక్ యోజన-3క్రింద 29.39 కోట్ల అంచనా వ్యయంతో 47.13 కిమీ సంబందించిన 7పనులలో 9.66 కోట్లను ఇప్పటివరకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో స్వయం సేవ గ్రూపులలోని మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలనే "లక్‌పతి దీదీ"లుగా 1,38,267 మందిని గుర్తించినట్లు అధికారులు సమాచారం ఇచ్చారని, ఇందులో దాదాపు 70% మంది వ్యవసాయ అనుబంధ పనులలో ఉన్నారన్నారు. 4డ్రోన్లను పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలో స్వయం సహాయక గ్రూపులకు శిక్షణ ఇచ్చి వీటి ద్వారా చిన్న, సన్నకారుల రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా డ్రోనుల వినియోగానికి అవకాశం కల్పించడం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వం డ్రోనుల పైన సబ్సిడీ ఇస్తుందని ఆయన తెలిపారు. పీఎంఏవై అర్బన్ మరియు గ్రామీణ్ క్రింద జిల్లాలో కేటాయించిన 85,482 గృహలకు 28,494 గృహాల్లో పనులు పూర్తై లబ్దిదారులు నివసిస్తున్నరన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగం పెంచాలి, ఈ పథకం క్రింద కనిష్ఠంగా 30 వేలు, గరిష్టంగా 78 వేలు సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. స్వయం సేవ గ్రూపులతో అనుసంధానం అయ్యి నిర్దేశించిన లక్ష్యాలు అందుకోవాలని అధికారులను ఆదేశించారు.పర్యాటకంగా అభివృద్ధిపై మాట్లాడుతూ హోప్ ఐ ల్యాండ్,దేవాలయాలతో అనుసంధానంచేస్తూ టూరిజం సర్క్యూట్ అభివృద్ధి చేయడంకోసం డీపీఆర్ తయారు చేయాలి అని ఆయన అధికారులకు సూచించారు.బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ తో ఎన్టీఆర్ బీచ్ అభివృద్ధికోసంకార్యాచరణ వేగవంతం చేయాలని సూచించారు. స్మార్ట్ సిటీ నిధుల వినియోగంపైన సమీక్షజరిగింది. ముఖ్యంగా కాకినాడ జిల్లా అభివృద్ధి ప్రణాళికల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వ్యవసాయ మరియు సీ పోర్ట్ ఆధారిత మెరైన్ మరియు ఆహార, వస్తు తయారీ పరిశ్రమలు, పర్యాటక, సేవ రంగంలో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు పెంచి జిల్లాను స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోని వికసిత భారత్‌కు బాటలు వేయాలని ఇరవై సూత్రాల అమలుచైర్మన్ లంకాదినకర్ సూచించారు .ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర చైర్మన్ లంకా దినకర్ అధ్యక్షతన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై క్షుణ్ణంగా చర్చించడం జరిగిందన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై ప్రత్యేక దృష్టి లక్ష్యసాధనకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.త్రీనాథ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాటకరంగంలో అత్యుత్తమ సేవలకు.... కందుకూరి పురస్కారాలు

- మంత్రి కందుల దుర్గేష్




**ఉమ్మడి గోదారి జిల్లాల సూర్య బ్యూరో :** ఏప్రిల్ 16వ తేదీన ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించుకునే తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం మరియు 26 జిల్లాలకు గానూ జిల్లా స్థాయిలో 107 మంది ప్రతిభ గల నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులకు కందుకూరి విశిష్ట పురస్కారాలను అందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటక, సినీ రచయిత డా॥ఎబుర్రా సాయి మాధవ్ ఛైర్మన్ గా 11 మంది నాటక రంగ ప్రముఖులతో నియమించిన ఎంపిక కమిటీ ఈ మేరకు పురస్కార గ్రహీతలను పారదర్శకంగా ఎంపిక చేసిందన్నారు. నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్ఠాత్మక రంగస్థల పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు, జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి కందుకూరి విశిష్ట పురస్కారంతో పాటు రూ. 10 వేల నగదును ఏప్రిల్ 16న సాయంత్రం 6 గం.లకు విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అందించనున్నామన్నారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. కళాకారులు, నాటకరంగ ప్రముఖులు, సాంకేతిక నిపుణులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని వెల్లడించారు.

# ఇంటర్ ఫలితాలలో జెడ్‌పి హైస్కూల్ విద్యార్థుల హవా



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** ఇటీవల విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్లస్ విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు యు.మీనా మాధురి,ఉపాధ్యాయులు మరియు విద్యా కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మీనా మాధురి మాట్లాడుతూ హైస్కూల్ ప్లస్ స్థాపించిన రెండో సంవత్సరంలోనే అత్యంత మంచి ఫలితాలు సాధించి,విద్యార్థునులు విజయకేతనం ఎగరవేశారని, 70% ఉత్తీర్ణత శాతంతో జిల్లా స్థాయిలో సామర్లకోట బాలికోన్నత పాఠశాల ప్లస్ రెండో స్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థిని నూతలపాటి శ్రీమాన్విత 848 /1000 సాధించి మొదటి స్థానం, సిహెచ్ శ్వేత 843/1000 మార్కులతో రెండో స్థానం,టీ హరి వర్షినిపూజ 800/1000.,మార్కులతో,3వస్థానం సాధించా న్నారు. MPC గ్రూపు నుండి బత్తుల ఝాన్సీ 779/1000 సాధించి మొదటి స్థానంలోనిలవగాజవ్వాదులఅర్చన692/1000 మార్కులతో రెండో స్థానంలో నిలిచారన్నారు.మొదటి స్థానం సాధించిన కు రూ.2 వేలు 2.3స్థానాలకు రూ.1000 చొప్పున నగదు బహుమతి హెచ్‌ఎం మీనా మాధురి అందజేయగా,ఇంగ్లీష్, కెమిస్ట్రీ, ఫిజిక్స్ సబ్జెక్టు ఉపాధ్యాయులు రూ.1000చొప్పున విద్యార్థునులందరికీ బహుమతి ప్రధానం చేసారు. విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం పట్ల విద్యా కమిటీ చైర్మన్ పి.భవాని,వైస్ చైర్మన్ పచ్చాకుల లోవరాజు హర్షం వ్యక్త చేసి అభినందించారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండి ముస్తఫా మృతి



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎండి ముస్తఫా మంగళవారం విశాఖపట్నంలో మృతి చెందారు. ముస్తఫా కాంగ్రెస్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుకి సన్నిహితులు ముస్తఫా మృతి పట్ల వివిధ రాజకీయ ప్రక్షాళనకు చెందిన నాయకులు సంతాపం ప్రకటించారు.

# అకాల వర్షం అపార నష్టం



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** ఆలమూరు మండలంలో మంగళవారం భారీ గాలులతో కూడిన వర్షం కురియంతో అన్నదాతలతో పాటు విద్యుత్ శాఖకు అపార నష్టం వాటి ల్లింది. ముఖ్యంగా అరటి రైతు లకు భారీ నష్టం వాటిలినట్లే చెప్పవచ్చు. ప్రస్తుతం అరటి చెట్లు ఈనిక దశలో ఉన్నాయని, భారీ గాలులు వేయడంతో అరటి చెట్లు మధ్యలో విరిగిపోయాయని రైతులు వాపోతున్నారు. అలాగే కోత దశలో ఉన్న వరి భారీ గాలులకు నేలనంట్టడంతో వరి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అలాగే విద్యుత్ శాఖకు చెందిన స్తంభాలు విరిగిపోవడంతో లంక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అలాగే పలు కొబ్బరి, తాటి చెట్లు ఇళ్లపై పడటంతో ఇళ్లకు నష్టం వాటిలినట్లు యజమానులు వెల్లడించారు. లంక గ్రామాల్లో విద్యుత్తును పునరుద్ధించేందుకు కూటమి నాయకులు విద్యుత్ శాఖకు సహకారాలు అందిస్తున్నారు. అలాగే లంక గ్రామాల్లో విస్తరిస్తున్న నర్సరీలకు భారీ వర్షం వలన అపార నష్టం వాటిలినట్లు నర్సరీ యజమానులు వెల్లడించారు.

# సంతాన సాఫల్య కేంద్రంలో ప్రపంచ శ్రేణి పరిజ్ఞానం



**రాజామహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక ఫెర్టి9 సంతాన సాఫల్య కేంద్రంఅత్యాధునిక ప్రపంచ శ్రేణి సాంకేతిక పరిజ్ఞానం అవిష్కరించింది. ఈ కేంద్రం సంతానం లేని తల్లితండ్రుల పాలిట ఒకవరం. ఈ సంతాన సాఫల్య కేంద్రం ఎన్నో జంటలకు వారి బావోద్వేగాలను, మానసిక స్థితిని, సామాజిక సవాళ్ళను గమనించి వైద్య రంగంలోని సవాళ్ళను అధిగమించి సంతాన సాఫల్యతకు మార్గాన్వేషణ చేస్తున్నది ఫెర్టి9 సెంటర్. సాంస్కృతిక సాంప్రదాయతలకు పుట్టినిల్లు అయిన రాజమండ్రి నగరం సంతాన లేమితో బాధపడుతున్న ఎన్నో కుటుంబాల వారికి ఫెర్టి9 సంతాన సాఫల్య కేంద్రం అందుబాటులోకి రావటం, నైతిక విలువలకు కట్టుబడి మరియు అధునిక వైద్యరంగ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సంతానోత్పత్తికి అవకాశాలు కల్పించటం జరిగినది. ఫెర్టి 9 సంతాన సాఫల్య కేంద్రం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రలలోను 11 సంతాన సాఫల్య కేంద్రాలను కలిగి టైర్-2 మరియు టైర్-3 నగరాలలోప్రపంచస్థాయిసంతానోత్పత్తి సాంకేతికతల ను ప్రవేశపెటుతున్నది. ఈ కేంద్రాలు నైతిక విలువలకు కట్టుబడి సురక్షితమైన ప్రపంచశ్రేణి మౌలిక సదుపాయములు కలిగి ఉన్నవి. రాజమహేంద్రవరంలోని ఫెర్టి9 కేంద్రం అందిస్తున్న అత్యంత కీలకమైన సాంకేతిక సౌకర్యాలు. సురక్షితమైన ఎంబ్రియో వృద్ధికి ఆధునిక ఎయిర్ హేండ్లింగ్ యూనిట్స్తో యూరిపియన్ స్థాయి ఐఎస్‌వో6 గ్రేడ్ శ్రేణి 1000 క్లీన్రూం ల్యాబ్స్. ఖచ్చితమైన ఫలితాల సాధనకు ఆర్ఎఫ్ఐడి ఆధారిత పరిష్కారమునకు ఆర్ఐ విట్నెస్ సిస్టమ్. పిండం పెరుగుదలకు గర్భం వంటి పర్యావరణను అందించే కె-సిస్టమ్ ఇంకుబేటర్స్. ల్యాబ్ పరిస్థితులను మరియు చికిత్స పరిసరాలను నిరంతరం పర్యవేక్షించుటకు అవసరమైన క్సిల్‌ట్రిక్స్ అలారం సిస్టమ్.

ఇంకా ఐయుఐ, ఐవిఎఫ్, ఐసిఎస్ఐ పిక్సే, బ్లాస్టోసిస్ట్, సంతానోత్పత్తి కణాల సంరక్షణ, జన్యుపరమైన పరీక్షలు టెస్సా, మైక్రోటిస్, మెసా వంటివి మరియు స్త్రీలకు లాపరోస్కోపి, హిస్టెరోస్కోపి ప్రతిరోగికి సకాలంలో సరైన చికిత్సా విధానాలను కూడ ఫెర్టి9 రాజమండ్రి కేంద్రం కలిగి ఉన్నది. డాక్టర్ సౌమ్య వరుదు, ఫెర్టి9 ఫెర్టిలిటి సెంటర్, రాజమండ్రి వారు మాట్లాడుతూ, తాము సంతానోత్పత్తి సంరక్షణ కొరకు సమర్ధ వంతమైన క్లినికల్ మద్దతుతో మార్గదర్శకంగా మరియు పారదర్శకంగా సంతానలేమితో బాధ పడే వారికి ఒక సంపూర్ణమైన విధానం ద్వారా శాస్త్రీయంగా వారికి అవసరమైన మానసిక, శారీరక స్థితులను అంచనా వేసి సంతానోత్పత్తి చికిత్సను అందిస్తున్నామని చెప్పారు. రాజమండ్రి ఫెర్టి9 సెంటర్ యొక్క ఫెర్టిలిటి స్పెషలిస్ట్ డాక్టర్ అశ్విని ఉయ్యూరి ఈ సందర్భంగా మాట్లాడుతూ "రాజమండ్రికి ప్రపంచ సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావడం ద్వారా, మా రోగులు ప్రపంచ స్థాయి చికిత్సా ఎంపికల కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు లేదా చాలా దూరం ప్రయాణించాల్సిన అవసరం లేదు - ఇవన్నీ వారికి ఇక్కడే, వారి స్వస్థలంలో అందుబాటులో ఉన్నాయి. ప్రతి జంటకు అధునాతన సంతానోత్పత్తి సంరక్షణనుఅందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం. ఇటీవల ప్రారంభించబడిన కేంద్రంగా, ఫెర్టి9 రాజమండ్రి స్థిరంగా 60% ఐవిఎఫ్ సక్సెస్ రేటును సాధించినట్లు చెప్పారు. ఫెర్టి9 సెంటర్ కేవలం చికిత్సకు మాత్రమే పరిమితంకాక, సామాజిక విద్య మరియు అవగాహన కార్యక్రమాలలో చురుకూగా పాల్గొంటున్నది. స్థానిక కుటుంబాలకు అవసరమైన ఆరోగ్యసంరక్షణను అందిస్తు, సంతానోత్పాత్తి పట్ల అవగాహన కలిగిస్తునది. ప్రజలకు విశ్వసనీయతను వారు అడిగే ప్రశ్నలకు సరియైన పరిష్కారాలు అందించు ప్రదేశంగా, వారికి వైద్యపరంగా సహకరించు కేంద్రంగా పేరొందినది. ఫెర్టి9 సంతాన సాఫల్య కేంద్రం అత్యాధునిక సంతానోత్పత్తి సౌకర్యాలను, నిపుణులైన వైద్య బృందం కలిగి సంతాన లేమితో బాధ పడే వారికి ఒక నేస్తంగా వారి కలలను సాకారం చేసే కల్పవల్లిగా రాజమండ్రి పరిసర ప్రాంత ప్రజలకు సహాయపడుతున్నది.

# పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

## - మండల టిడిపి అధ్యక్షులు వెంకట్ రాజు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** పేదలకు వైద్య సేవలు అందించడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకట్ రాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఆత్రేయపురం గ్రామానికి చెందిన ఐదుగురుకి ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రూ.44 లక్షలు సీఎం సహాయనిధి నుండి వచ్చిన నిధులు పంపిణీ చేశారని ఆయన చెప్పారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు, పీహెచ్సీ పాత భవనం తొలగించి తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదునూరి రామ్ బద్రిరాజు, సాగి చక్రవర్తి, కల్లేపల్లి సీతారామరాజు తదితరులు ఉన్నారు.

# కట్టమూరులో డీఎల్‌పిఓ త్రాగునీటి సరఫరా పరిశీలన



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా, డిపిఓ రవికుమార్ ఆదేశాల మేరకు మంగళవారం పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామంలో వేసవి దృష్ట్యా త్రాగునీరు పంపిణీపై పెద్దాపురం డిఎల్‌పిఓ ఎం.బాలామణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు త్రాగునీటి సరఫరాపై ఎటువంటి అలసత్వం వహించరాదని, శివారు ప్రాంతాలకు కూడా త్రాగునీరు అందించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి, సేంద్రియ ఎరువులు తయారుచేసే విధానం ద్వారా ఆదాయం సమకూర్చవలసిన ఆవశ్యకతను, చెత్త సేకరణ, వంటి వివరాలను పంచాయతీ సెక్రటరీ నక్కా సత్యనారాయణమూర్తిని అడిగి తెలుసుకుని సంపద కేంద్రం ముఖ్య ఉద్దేశం, చెత్త సేకరణపై పలు సూచనలు చేశారు. దీనిలో భాగంగా పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

## - తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై పేదలకు స్వయంగా అన్నం వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు ఆధ్వర్యంలో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారని,ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నాగుమల్లి మణికంఠ రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు,సూరపురెడ్డి నరేష్,కురుమళ్ళ నాగేశ్వరావు, సత్తి సోమరాజు, గంధం శ్రీనివాస్,డ్రిల్ మాస్టారు, కనకరాజు, సతీష్ ఇతరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన




**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఫైర్ స్టేషన్ నందు అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళవారం పెద్దాపురం ఎడిఎఫ్ఓ ఎన్.శ్రీహరి జగన్నాధ్ ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణంలో స్థానిక బస్టాండ్, మెయిన్‌రోడ్ సెంటర్‌లలో ఈ నెల 14 నుండి 20వ తేది వరకు అగ్నిమాపక వారోత్సవాలులో భాగంగా పట్టణంలో పలు ప్రాం తాలలో ఫైర్ వాహనాలతో ర్యాలీ నిర్వహించి, పట్టణ ప్రజలకు ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది కె.వి.వి.సత్యనారాయణ, పి.ఆర్.ఆర్.ప్రసాద్, వై.వీరబాబు, ఎస్.అప్పన్న, కె.మురళీకృష్ణ, ఎండి.యాకుబ్, ఎం.సురేష్, జి.చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బ్రాహ్మణ సంఘం కార్యదర్శిగా భాగవతుల



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా మంగళవారం ఏలూరు అంబికా ఫ్లావర్స్ నందు జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికైన సభ్యులందరూ హాజరయ్యారు. మండలంలోని ర్యాలీ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగన్మోహిని కేశవస్వామి ఆలయానికి కార్యనిర్వాహణాధికారిగా పనిచేస్తున్న భాగవతుల వెంకటరమణమూర్తి రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బ్రాహ్మణ సంఘ నాయకులు, ఆలయ అర్చకులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# నారాయణగిరిపై ఘనంగా శ్రీనివాసుని కళ్యాణం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరంలోని శ్రీ నారాయణగిరిపై శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో ద్వారకా తిరుమల దేవస్థానం దత్తత దేవాలయమైన రంప శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా వేద పండితులు, ఆలయ అర్చకులచే శ్రీవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీవారి కళ్యాణం తిలకించి, అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద నారాయణగిరి కొండపై బ్రహ్మోత్సవాలు సందర్భంగా నాలుగోరోజు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమాలు ద్వారకా తిరుమల దేవస్థానం ఆలయ చైర్మన్ ఎస్వి సుధాకర్, ఈ.ఓ. ఎన్.వి.ఎస్.ఎస్.మూర్తి, ఎ.ఇ.ఓ.రమణరాజు,సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వరస్వామివారి కళ్యాణ మహోత్సవం, వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగాయని ఆలయ అర్చకులు అద్దంకి వెంకటేశ్వర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ శాసన సభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి, కారుకోడి పూజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి మాట్లాడుతూ శ్రీవారి సేవకులు, ఆలయ అర్చకులు అద్దంకి వేంకటేశ్వరరావు శర్మ, ఆలయ సిబ్బంది వీర్రాజు కుటుంబ సమేతంగా భుజస్కంధాలపై వేసుకుని సేవ చేసిన విధానాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులు నారాయణగిరిపై శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి కృషి చేసిన సాదిక్ హుస్సేన్‌ను స్మరించుకున్నారు. కాగా నారాయణగిరిపై శ్రీ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈనెల 11వ తేదీ నుండి ఐదు రోజులు పాటు ఆలయంలో స్వామివారికి విశేష పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 17న కాకినాడలో అర్బన్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో

# మెగా వార్షికోత్సవం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈనెల 17వ తేదీన కాకినాడ అర్బన్ మండలం విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో (ఆనందభారతి హై స్కూల్) మెగా వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ అర్బన్ మండలం ఎంఈఓ-1 కేవీపీ సత్యనారాయణ, ఎం ఈ ఓ-2 సిహెచ్ రవి తెలిపారు. మెగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏర్పాటు చేసిన కమిటీల సభ్యులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ ఆకాంక్షలకు అనుగుణంగా కాకినాడ అర్బన్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘసంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అదే సమయంలో కాకినాడ అర్బన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక ఆనందభారతి ఉన్నత పాఠశాలఆవరణలో మెగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మండల విద్యాశాఖ ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. మెగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వివిధ కమిటీలను ఏర్పాటు చేసి సమీక్ష చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయు లు, ప్రధానోపాధ్యాయులు, ఆఫీసు సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని ఈ సందర్భంగా ఎంఈఓ-1 కే.వి.వి.సత్యనారాయణ, ఎంఈఓ-2 సిహెచ్ రవి విజ్ఞప్తి చేశారు.

# ఏజెన్సీలో సారా బట్టీలపై దాడులు.. ఊట ధ్వంసం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో సారా బట్టీలపై దాడులు నిర్వహించి, ఊట ధ్వంసం చేసినట్టు రంపచోడవరం ఎక్సైజ్ సిఐ శ్రీధర్ తెలిపారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రంప చోడవరం వారి ఆదేశాలు మేరకు రంపచోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ వారి సిబ్బంది, ఏసిఇఎన్ఎఫ్‌టి, కాకినాడ సిబ్బంది, ఎఇఎస్ పిఎఫ్, రంపచోడవరం సిబ్బంది, ఎన్ఫోర్స్మెంట్ కాకినాడ సిబ్బందితో కలిసి అడ్డతీగల మండలం గొంటువానిపాలెం గ్రామ పరిధిలోని ఏలేరు ప్రాజెక్టు సమీపంలో ఆకస్మిక దాడులు నిర్వహించినట్టు ఎక్సైజ్ సిఐ శ్రీధర్ తెలిపారు. ఈ దాడిలో 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 40 కిలోలు బెల్లం స్వాధీన పరుచుకొని, సారా ఊట తయారీ దారుడు పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఎవరైనా నాటు సారా తయారుచేసినా అమ్మినా, అటువంటి నేరాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, ముద్దాయిలు పై కేసులు నమోదు చేసి బైండోవర్ చేస్తామని తెలిపారు. ఒకవేళ మరలా సారా కేసుల్లో పట్టుబడితే తాసిల్దార్ ఎదుట హాజరు పరిచి ఒక లక్ష రూపాయలు వరకు జరిమానా విధించడం జరుగుతుందని, అయినప్పటికీ మారకపోతే నేరస్తులపై పీడి యాక్ట్‌ను ఉపయోగించి ఒక సంవత్సరం వరకు రిమాండ్ ఉండే విధంగా చేస్తామని హెచ్చరించారు. ఎవరి వద్దనైనా నాటుసారా సమాచారం ఉంటే రంప చోడవరం ఎక్సైజ్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, సారా సమాచారం ఇచ్చినవారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిఐ శ్రీధర్‌తోపాటు హెడ్ కానిస్టేబుల్ నాయుడు, సన్యాసి రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి విజన్ ఆక్షన్ ప్లాన్ తయారీపై వర్క్‌షాప్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గస్థాయి విజన్ ఆక్షన్ ప్లాన్ తయారి, అమలు పర్యవేక్షణ కార్యక్రమములో భాగంగా మంగళవారం కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరములో అమరావతి ప్రణాళిక విభాగం సీనియర్ సలహాదారు డి.వి.వి.సీతాపతి రావు, ఎపిఎస్‌డిపిఎస్ సిబ్బందిచే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో అందరు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, నియోజకవర్గపు ప్రణాళిక యూనిట్ సభ్యులందరుకు శిక్షణ మరియు వర్క్ షాప్ నిర్వహి ంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో 3 జిల్లాల అసెంబ్లీ నియోజకవర్గముల ప్రత్యేక అధికారులు, మూడు జిల్లాల అర్ధ గణాంక అధికారులు, పి.త్రినాథ,ఎల్.అప్పలకొండ, పి.వెంక టేశ్వర్లు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శంఖవరం సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ బిందు మాదవ్



**అన్నవరం, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా, అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని శంఖవరం గ్రామములో రాత్రి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహమునకు జరిగిన అవమానంపై, కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, బాధితులతో మాట్లాడారు. దర్యాప్తు అధికారులకు దిశా నిర్దేశం చేసి, వెంటనే ముద్దాయిలను అరెస్టు చేసి, కఠిన చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ ముద్దాయిలను తొందర్లోనే పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని ఇచ్చిన హామీ మేరకు శంఖవరం గ్రామస్తులు మంగళవారం ఉదయం నుండి చేస్తున్న ధర్నాను సాయంత్రం 5 గంటలకు విరమించారు.

## జగ్గి రెడ్డికి అభినందనలు వెల్లువ



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టి మాజీ ఎమ్మెల్యే చర్ల జగ్గిరెడ్డికి అభినందనలు వెల్లువ భారీగా కొనసాగుతూనే ఉంది. జిల్లా నలుమూలల నుండి కాక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు ఇతర జిల్లాల నుండి కూడా అభిమానులు నాయకులు కార్యకర్తలు అధికారులు ఈ స్వగృహం గోపాలపురంలో కలిసి అభినందనలు తెలుపుతున్నారు. మంగళవారం మాజీ మంత్రివర్యులు రాజోలు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ గొల్లపల్లి సూర్యారావు బృందం మాజీ చైర్మన్ షర్మిల రెడ్డి వారి బృందం, దిగవంత నిండగుదుటి మోహన్ కుటుంబ సభ్యులు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు కలిసి దుస్సాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# మానవత్వం చాటుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**– విజ్జేశ్వరం– మద్దూరులంక దగ్గర గోదావరిలో దిగి మృతిచెందిన యువకుల కుటుంబాలకు మంత్రి దుర్గేష్ వ్యక్తిగత ఆర్థికసాయం**

**ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున రెండు కుటుంబాలకు రూ.20వేల సాయం**

**– తన సిబ్బంది ద్వారా కుటుంబాలకు అందించిన మంత్రి దుర్గేష్**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** మంత్రి కందుల దుర్గేష్ తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు సమీపంలోని విజ్జేశ్వరం– మద్దూరులంక దగ్గర గోదావరి నదిలో ఈతకు వెళ్లి మృతి చెందిన నిడదవోలు చర్చ్ పేట, రాజమండ్రికి చెందిన ఇద్దరు యువకుల కుటుంబాలకు తక్షణ సాయంగా తలా రూ.10వేల చొప్పున రూ.20వేల వ్యక్తిగత ఆర్థిక సాయాన్ని అందించారు. మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం కేబినెట్ సమావేశానికి హాజరైన నేపథ్యంలో తన సిబ్బంది ద్వారా సంబంధిత ఆర్థికసాయాన్ని ఆయా బాధిత కుటుంబాలకు అందజేశారు. సోమవారం గోదావరిలో దిగి గల్లంతైన యువకులు ప్రవీణ్ (15), హర్ష(18) ఆచూకీ కోసం అధికారులను, సిబ్బందిని సమాయత్తపరిచి అహర్నిశలు శ్రమించిన మంత్రి దుర్గేష్ ఎట్టకేలకు అర్ధరాత్రి యువకుల మృతదేహాలను వెలికితీయించి కుటుంబాలకు అప్పజెప్పారు. కడసారి తమ కుమారులను చూసుకునే అవకాశం కల్పించిన మంత్రి కందుల దుర్గేష్‌కి కృతజ్ఞత చెబుతూనే బాధిత యువకుల తల్లిదండ్రులు కన్నీటితో తమ చిన్నారులకు తుది వీడ్కోలు పలికారు. బంగారు భవిష్యత్ ఉన్న పిల్లలను కోల్పోవడం హృదయ విదారకమైన ఘటనగా మంత్రి పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామన్న హామీ మేరకు తక్షణ సాయంగా ఆర్థిక సాయం అందించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# ఆక్సిజన్ హాస్పిటల్స్ మరియు ముల్లపూడి డెంటల్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో కానూరులో వైద్య శిబిరం

**– సహకారం అందించిన పెరవలి మండలం లయన్స్ క్లబ్ సభ్యులు**

**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆక్సిజన్ హాస్పిటల్స్ మరియు ముల్లపూడి డెంటల్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో ఏప్రిల్ 15వ తేదీ మంగళవారం కానూరులో షిరిడి సాయిబాబా ఆలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి పెరవలి మండలం లయన్స్ క్లబ్ సభ్యులు సహాయ సహకారాలు అందించారు. ఈ శిబిరంలో డా. కిషోర్ వల్లభనేని ఎంబిబిఎస్ ఎంఎస్ జనరల్ సర్జన్ మరియు డా. నితిషా ముల్లపూడి కాస్మెటిక్ డెంటిస్ట్ పాల్గొని శిబిరంలో పాల్గొన్న వారికి ఉచిత వైద్య సేవలు అందించారు.ఈసందర్భంగా డాక్టర్ నితిష ముల్లపూడి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఈ వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడం తమ ఉద్దేశమని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దంత పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య విద్య వంటి సేవల తోపాటు ఉచితంగా ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, సబంధిత పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోలా సీతయ్య నాయుడు, సెక్రెటరీ బూరుగుపల్లి రాజు, డైరెక్టర్ సిరిగినీడి శేషగిరిరావు తోపాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# 17న ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ కాలేజీలో మినీ ప్లేస్మెంట్ డ్రైవ్

**భీమవరం,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ,నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో భీమవరం ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ కాలేజీలో ఈ నెల 17వ తేదీన మినీప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోకమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో అపోలో ఫార్మసీ,కుశలవ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలలో ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందని,18–35 సంవత్సరాల వయస్సు కల్గిన పురుష,మహిళా అభ్యర్థులు అర్హులని కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని,నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆసక్తి ఉన్న వారు %ఖుఱజూబఅఖుఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% ఈ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కాగలరు. ఇతర వివరములకు రాధిక –94418 41622 నెంబర్ నందు సంప్రదించాలని తెలిపారు

# విద్యార్థులు సెల్‌ఫోన్ గేమ్‌కు దూరంగా ఉండాలి

**– పాస్టర్ టి.కరుణ్ రాజు**



**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** పిఠాపురం బర్నింగ్ టూల్స్ మినిస్ట్రీస్ చర్చ్ లో షాలేమ్ గాస్పల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సండేస్కూల్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈసందర్భంగా పాస్టర్. టి.కరుణ్ రాజు మాట్లాడుతూ చాలా మంది చిన్నపిల్లలు మరియు యవ్వనస్థులు సెల్ ఫోన్ కి, వీడియో గేమ్స్, ఫేస్బుక్ వాటికి అలవాట్లకు బానిసై తల్లిదండ్రులు మీద తిరుగుబాటు అవ్వుతూ , చదువు మీద ఏకగ్రత లేక పోవడం వారు మానసికంగా ఎవరితో కలవకుండా ఒంటరిగా జీవించడం జరుగుతుందని ఈ వేసవి సెలవుల్లో కూడా చిన్ని పిల్లలు సెల్ ఫోన్ కి ఎక్కువ సమయం గడుపుతు వుంటారని అందుకే చిన్న పిల్లలకు మరియు యవ్వనస్థులకు డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిని మంచి మార్గంలో నడిపించే విధంగా టీచర్స్‌కి చైల్డ్ సైకాలజీ, మోటివేషన్ సాంగ్స్, టీచింగ్ మెథేడ్స్ , మొదలగు వాటిపై సేవాభారత్ టీమ్ నానాజీ, బి.నానిబాబు మరియు కె.ఎలీషా నేర్పించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమానికి బర్నింగ్ టూల్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ కె.ఎలీషా స్పాన్సర్ చేయడం జరిగిందన్నారు. అనంతరం కె.రాణి ఓఫీర్ చేతుల మీదుగా టీచర్స్‌కి సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పి.సి.పి.డబ్ల్యూ. ఎ.సెక్రెటరీ. పి.సోంబాబు ,యల్ల అనిల్ కుమార్, వి.స్టాన్లీ, టి.బ్యూలాగ్రేస్, కె.నిస్సీ, శంఖవరం, చేబ్రోలు, నాగులపల్లి, కుమారపురం, పిఠాపురం తదితర ప్రాంతాల నుండి టీచర్స్ పాల్గొన్నారు.

# హెల్మెట్ మన ప్రాణ రక్షణ కవచం

**– పిఠాపురం సర్కిల్ జి.ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** హెల్మెట్ మన ప్రాణ రక్షణ కవచమని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ అన్నారు. పిఠాపురం పాదగయ సెంటర్ వద్ద పిఠాపురం పిఠాపురం సర్కిల్ ఎస్సైలు వి. మణికుమార్, షేక్ జానీ భాషా, జి. వెంకటేష్ మరియు సిబ్బందితో హైవే వెళ్తున్న ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనాలను నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్ యొక్క ప్రాధాన్యత, అనుకోకుండా జరిగే ప్రమాదాల్లో హెల్మెట్ ధరించినట్లయితే ప్రాణం కాపాడుకోవచ్చని, అదేవిధంగా పాటించవలసినటువంటి ట్రాఫిక్ నియమాలు గురించి వివరించారు. వాహన చోదకులు తమ దగ్గర ఉంచుకోవలసిన టువంటి డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్సులు ఇన్సూరెన్సు గురించి మరియు ప్రస్తుత చట్టాల పైన అందరికీ అవగాహన కల్పించారు. అధిక వేగంగాను/మద్యం సేవించి/ మొబైల్ డ్రైవింగ్ చేసేటప్పుడు జరిగే అనర్థాలు గురించి వివరిస్తూ... యాక్సిడెంట్ లో పొరపాటున వాహనం నడిపే వ్యక్తి అని లేదా ఎదుటి వ్యక్తి గాని నష్టం జరిగిన లేదా ప్రాణాలు పోయిన వారితోపాటు వారి యొక్క కుటుంబ సభ్యుల జీవితాల్లో కూడా ఆర్థికంగానూ, మానసికంగాను ఇబ్బందులు కలుగుతాయి కనుక వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించి ఎటువంటి ప్రమాదాలకు గురికావద్దని తెలియజేశారు.

# మండలంలో 25 గ్రామాల్లో దోమల మందు పిచికారి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని మూడు పీహెచ్ లు పరిధిలో 25 గ్రామాల్లో దోమల మందు పిచికారి కార్యక్రమం ఏప్రిల్ 16 నుండి మే 31 వరకు మొదటి విడత దోమల నివారణ కు మందు స్ప్రే చేయడం జరుగుతుందని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్. ప్రసాద్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి వర్కర్లు, ఆశాలు, వెలుగు వివో, వైద్య సిబ్బంది, మెడికల్ ఆఫీసర్, సబ్ యూనిట్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఆల్ఫా సైపర్ మైత్రిన్ దోమల నివారణకు స్ప్రే చేయడం జరుగుతుందన్నారు.

జడ్డంగి పి హెచ్ సికి చెంది పూదేడు, ఓ కుర్తి, మారేడు బాక, రత్నాలపేట, పెద్ద గర్రంగి, పెదరేల్లంగిపాడు, దుర్గానగర్, జి శరభవరం, బోర్నగూడెం, మర్రిపాలెం, లాగరాయి పీహెచ్ సికి చెంది దోనెలపాలెం, బోనాంగిపాలెం, జి ఓకృతి, చీడిపాలెం, లోదొడ్డి, అనంతగిరి, కింద్ర, ముల్లిమెట్ల, లాగరాయి, రాజవొమ్మంగి పి హెచ్ సి కి చెంది దాక రాయి, కొండపల్లి, సూరంపాలెం,డి మల్లవరం, గింజర్తి, తంటికొండ, రాజవొమ్మంగి వెస్ట్‌లో అలానే ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, ఆశ్రమ, గురుకుల పాఠశాలలో స్ప్రింగ్ చేయడం జరుగుతుందని సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహం కేసులో పోలీసుల అదుపులో ఇద్దరు అనుమానితులు

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు మండలం పొలసానిపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసి అవమానించిన ఇద్దరు నిందితులను అదుపులోనికి తీసుకున్నట్టు ఎస్సై తెలిపారు. ఈనెల 12వ తేదీ రాత్రి నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసి అవమానించినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది.దీనిపై దర్యాప్తు చేసిన ఎస్సై వై సుధాకర్ ఈ సంఘటనలకు బాధ్యులుగా గుర్తించిన తండ్రి ,కొడుకులు ఉండి రాంబాబు,సాయి వీరాస్వామి అరెస్టు చేశారు. మంగళవారం కోర్టుకు హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు.

## మంచి రోజులు వచ్చాయి రైతులకు మంచి చేసే కూటమి ప్రభుత్వం వచ్చింది...





**రాజవోలు గ్రామంలో రైతులకు**
**వ్యవసాయ యాంత్రికరణలు అందించిన ఎమ్మెల్యే గోరంట్ల...**

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో:**మంచి రోజులు వచ్చాయని రైతులకు మంచి చేసే కూటమి ప్రభుత్వం వచ్చిందని, రైతన్నకు పెద్దపీట వేసే విధంగా ప్రభుత్వం ముందుకెళుతుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.మంగళవారం రాజవోలు గ్రామంలో మూడు కిషీ ట్రాక్టర్లు (పవర్ టిల్లర్) ఒక రోటోవేటర్, బ్యాటరీ స్ప్రేయర్లు అర్హులైన రైతులకు ఎమ్మెల్యే గోరంట్ల అందించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను నట్టేట ముంచేసిందని, రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించకుండా మిల్లులకు తోలిన ధాన్యానికి సొమ్ములు చెల్లించకుండా నెలల తరబడి కాలయాపన చేసి రైతులను దగా చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు బడ్జెట్ కేటాయింపులో కూడా పెద్దపీట వేసిందని, వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా కిషీ ట్రాక్టర్ (పవర్ టిల్లర్) మొత్తం ధర 2,29500/- ప్రభుత్వ సబ్సిడీ 1లక్ష రూపాయలు, రైతు చెల్లించవలిసింది 129500/-, రోటోవేటర్ మొత్తం ధర 132600/- ప్రభుత్వ సబ్సిడీ 50000/- రైతు చెల్లించవలసినది 82600/-, బ్యాటరీ స్ప్రేయర్లు మొత్తంగా 4590/- ప్రభుత్వ సబ్సిడీ 1000 రూపాయలు రైతు చెల్లించవలసినది 3590/- ఇలా అనేక రకాల యాంత్రికరణలను అర్హులైన రైతులకు అందిస్తున్నామని, రైతు వద్ద నుండి ధాన్యాన్ని మిల్లుకు చేర్చిన 48 గంటల లోపు సొమ్ములు రైతులు ఖాతాలోకి చేరుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల తెదేపా అధ్యక్షుడు మచ్చేటి ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, మార్ని వాసుదేవ్, ఎం.పీ.డీ.వో డి.శ్రీనివాసరావు, ఏ.వో భీమరాజు, నిమ్మలపూడి రామకృష్ణ, కురుకూరి కిషోర్, వల్లేపల్లి శ్రీరామ్ చౌదరి, గాలి వెంకటేశ్వరరావు చాపల వెంకటరావు, మట్ట శ్రీను, బొప్పన శ్రీను, అంగర రాజు, ఒకలపూడి ఆదినారాయణ, ముత్యాల రామారావు, మరపట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూపర్ భాను అంబేద్కర్‌కు జిల్లా కలెక్టర్ సత్కారం



కాకినాడ, మేజర్ న్యూస్ : మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కూపర్ భాను అంబేద్కర్ ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా అధికారులతో కలిసి ఘనంగా సత్కరించి, ఆయనకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అనాధ మృతదేహాలను ఉచితంగా స్వయంగా అంత్యక్రియలు చేయడం చాలా సహసంతో కూడిన పని అని, ఇటువంటి సేవా దృక్పథంతో పనిచేయడానికి ఎంతో పెద్దమనసు ఉంటేనే తప్ప ఇటువంటి కార్యక్రమాలను చేయలేరని ఈ సందర్భంగా అంబేద్కర్ ను కొనియాడారు. ఇటీవల ఒక దినపత్రికలో ప్రచురితమైన అతడే ఆ నలుగురు అనే క్యాప్షన్‌తో కూపర్ భాను అంబేద్కర్ గురించి ఒక వార్త ప్రచురితమైందని, ఆ వార్తను చూసిన వెంటనే అతనిని సత్కరించాలని సంకల్పించుకున్నానని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ పట్టణంలో ఉంటూ భార్య ఇద్దరు కుమారులు ఉన్న అంబేద్కర్ కాకినాడ సమీప ప్రాంతాలలోని అనాధ మృతదేహాలను స్వయంగా అంత్యక్రియలు చేయడం అంటే పెద్ద సాహసమని కలెక్టర్ అన్నారు. సమాజంలో అందరికీ ఆదర్శప్రాయమైన పని చేస్తున్న అంబేద్కర్ ను ఆయనను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కూపర్ అంబేద్కర్ యొక్క కుటుంబ సభ్యులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు, పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు చెల్లించాలి

**- నేషనల్ హెల్త్ మిషన్ ఆవిర్భావ సభలో**
**జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబిరాణి డిమాండ్**
**- డిమాండ్ల సాధనకై ఆగస్టులో**
**ఆశాల దేశవ్యాప్త నిరవధిక సమ్మెకు సిద్ధం**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** నేషనల్ హెల్త్ మిషన్ ప్రారంభించి 20 ఏళు పూర్తయిన సందర్భంగా కచేరిపేట అంబెద్కర్ భవన్లో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎన్.హెచ్.ఎం. ఆవిర్భావ దినోత్సవం అంబేద్కర్ చిత్రపటానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సభకు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నర్ల ఈశ్వరి, మలకా నాగలక్ష్మీ, ఎం.లక్ష్మీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముక్య అతిథిగా హాజరయిన జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి. బేబిరాణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్లోనే ఆశాలకు అధిక వేతనం చెల్లిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ సాక్షిగా అసత్యాలను ప్రసారం చేస్తుందని విమర్శించారు. తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కంటే ఆశా కార్యకర్తలకు అధిక వేతనం చెల్లిస్తున్నారని తెలియజేశారు. తక్షణం ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేలు రాష్ట్రంలో అమలు చేయాలని, నేషనల్ హెల్త్ మిషన్ ను సంస్థాగతం చేసి ఆశా కార్యకర్తలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ విజయవంతం చేయడంలో క్రింది స్థాయి పనిచేసే ఆశా కార్యకర్తల పని కీలకమైందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎన్.హెచ్.ఎం లక్ష్యాలు పూర్తిచేయడంలో ఆశాల కృషిని గుర్తించిందని తెలిపారు. రాష్ట్రంలో మాత్రం ఆశాలకు సంబంధం లేని అనేక ఇతర పనులను అప్పగించి పనిభారం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆశలకు 21వేలు వేతనం చెల్లిస్తామని ప్రకటించి యూటర్న్ తీసుకుని అలాంటి ఉద్దేశం లేదని రెండవరోజే మాట మార్చడం బీజేపీ రాజకీయ దివాళాకోరు విధానాలకు సాక్ష్యమని ఎద్దేవా చేశారు. పెన్షన్ ప్రకటించిన తర్వాతే ఆశా కార్యకర్తలను రిటైర్మెంట్ చేయాలని, ఆశా కార్యకర్తలకు స్కూటర్లు అందించాలని, ప్రతి పీహెచ్సీలో ఆశలకు వెయిటింగ్ హాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి సౌహార్ద సందేశం ఇచ్చారు. సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర కోకన్వీనర్ పలివేల వీరబాబు, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, షేక్ పద్మ, రాణి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్స్ ఆశాజ్యోతి, ఎం.లలిత, ఏ.పద్మావతి, కే.మరియా రత్నం, కె.గంగా భవాని, ఎం.బేబి, వి.ఉమావతి, ఎం.భారతి, రమణమ్మ, లోవకుమారి, చెక్కల వేణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న యువనేత యనమల రాజేష్



**తొండంగి, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తొండంగి మండలం సీతారామపురం గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యనమల రాజేష్ పాల్గొన్నారు. కమిటీ సభ్యులు పెండ్యాల మణికంఠ స్వామి, పెండ్యాల ప్రకాష్, మేడిపోయిన శ్రీను, కొలివెల నాగ సూరి తదితరులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల రాజేష్ అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సీతారామపురం టిడిపి సీనియర్ నాయకులు గింజాల సూరిబాబు, సారిపల్లి బాబురావు, గింజాల భూబయ్య, పెండ్యాల శ్రీను, పెండ్యాల మణికంఠ స్వామి, యనమల రాజేష్‌ని ఆహ్వానించారు. తదుపరి అమ్మవారినీ దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపి జెఏసి ఉమ్మడి కార్యదర్శిగా రామ్మోహన్ రావు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ కార్యదర్శిగా కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి సాదనాల రామ్మోహన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సాధనాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అల్ నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ సగరపు చిన్న పాపారావు, కొప్పిశెట్టి కృష్ణ, ట్రెజరర్ గోపి, లక్ష్మణరావు, రామకృష్ణ ముమ్మిడి శ్రీనివాస్, టేకి శ్రీనులు కలిసి అభినందనలు తెలిపారు.

## వ్యాధులు నివారణకు దోమల మందు స్ప్రేయింగ్



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండలంలో రేపటి నుంచి వివిధ గ్రామాలలో మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెం గ్యూ, బోధకాలు మొదలగు వా ్యధులు వ్యాప్తి చెందకుండా మూడు టీములుగా ఐఆర్‌ఎస్ ఆపరేషన్ దోమల నివారణ స్ప్రే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రంపచోడవరం ఎంపిడివో సుండం శ్రీనివాసు దొర మంగళవారం తెలిపారు. మొదటి రోజు నరసాపురం పరిధిలోని ఈతలపాడు, ఆకూరు పంచాయతీ పరిధిలోని గ్రామాలు, నర్సాపురం పరిధిలో గ్రామాలు వాడపల్లి పరిధిలో నిమ్మలపాలెం గ్రామాలు మలేరియా మందు స్ప్రే కార్యక్రమం ఇంటింటికి తిరిగి చేపట్టడం జరుగుతుందన్నారు. కాబట్టి ఆయా గ్రామాల ప్రజలందరూ సిబ్బందికి సహకరించి, ఐఆర్‌ఎస్ ఆపరేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడివో శ్రీనివాసు దొర విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం మండలం పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించవలసిందిగా ఆయన కోరారు. కాగా పంచాయతీ కార్యదర్శులు అందరూ మీ పరిధిలోని గ్రామాల్లో ఐఆర్‌ఎస్ ఆపరేషన్ దోమల వ్యాప్తి నివారణపై పూర్తిస్థాయిలో ప్రజలకుఅవగాహన కల్పించవలసిందిగా ఎంపీడీవో శ్రీనివాసు దొర సూచించారు.